**గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ సురేష్ కుమార్ కైత్**

**క్రిమినల్ యం.పి.నెం.1940/2016, క్రిమినల్ అప్పీల్ నెంబరు.667/2016**

**తేదీ: 30.11.2016**

మధ్య:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ........ అప్పీలుదారు/ఫిర్యాదుదారు

మరియు

నానిగిరి సతీష్ కుమార్ మరియు మరో ఎనిమిది మంది ....... ప్రతివాదులు

**తీర్పు:-**

ఆర్.పి.(యు.పి) యాక్ట్, 1966లోని సెక్షన్ 3(ఎ) కింద దోషారోపణ చేయబడిన ప్రతివాదులు- నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ సి.సి.నెంబరు.758/2006లో 30-08-2014న విశాఖపట్నం రైల్వే కోర్టు- 2వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (రైల్వేస్) ఇచ్చిన తీర్పును సవాలు చేయడానికి అప్పీలు దాఖలు

చేసేందుకు చోటు చేసుకున్న 369 రోజుల జాప్యం మాఫీ చేయాల్సిందిగా కోరుతూ ఈ పిటిషన్ దాఖలైంది.

పిటిషనర్ – అప్పీలుదారు తరపున విద్యావంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలను వినిపించారు. సవాలు చేయబడిన తీర్పు మరియు రికార్డులోని ఇతర వివరాలు కూడా పరిశీలించడమైనది.

ఈ కేసు నిర్ణయించే నిమిత్తం వాస్తవాలు ఈ విధంగా ఉన్నాయి. ఆర్.పి.(యు.పి)యాక్ట్, 1966లోని సెక్షన్ 39(ఏ) ప్రకారం దోషారోపణ చేయబడిన ప్రస్తుత ప్రతివాదులు క్రింది కోర్టులో విచారించబడి నిర్ధోషులుగా విడుదలయ్యారు. ప్రభుత్వ ఆవేదన ఏమిటంటే ప్రతివాదులను నిర్ధోషులుగా విడుదల చేస్తూ వెలువరించిన తీర్పు శాసన విరుద్ధమైనదని, బలమైన సాక్ష్యాధారాలకు ప్రతి కూలమని, కేసులోని సంఘటనల సంభావ్యతలకు విరుద్ధమైనవని, అందువల్ల ప్రస్తుత ప్రతివాదులను నిర్ధోషులుగా విడుదల చేస్తూ వెలువరించిన తీర్పును రద్దు చేసి ప్రతివాదులను చట్టపరంగా శిక్షించాలని కోరుతూ, ప్రస్తుత పిటిషన్ ద్వారా అప్పీలు దాఖలు చేసేందుకు

మించిపోయిన గడువును మాఫీ చేయాల్సిందిగా ప్రభుత్వం కోరుతోంది.

అనేక సార్లు వాయిదాల మంజూరు చేసినప్పటికీ ప్రతివాదుల సరియైన చిరునామాలు విద్యావంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయ అధికారులు సమర్పించలేకపోయారు.దోషారోపణల నుంచి ప్రతివాదులను విముక్తి గావిస్తూ ట్రయల్

కోర్టు 30-08-2014న తీర్పు ఇచ్చిన దృష్ట్యా, విద్యావంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయ అధికారులను మరోసారి ప్రతివాదుల సరియైన చిరునామాలు ఇవ్వాల్సిందిగా ఆదేశించడం వలన ప్రయోజనం ఉంటుందని నేను భావించడం లేదు.

ఇంకా, తీర్పు త్వరగానే వెలువడడం మరియు అప్పీలు దాఖలు చేయడంలో కలిగిన జాప్యాన్ని మాఫీ చేయాల్సిందిగా దాఖలు చేసిన ప్రస్తుత పిటిషన్ ను ఈ రోజున అనగా 30-11-2016న విచారణ చేపట్టాము, అంటే ట్రయల్ కోర్టు తీర్పు వెలువడిన రెండు సంవత్సరాల మూడు మాసాలా తర్వాత. ఇంతే కాదు, అప్పీలు దాఖలు చేయడంతో కలిగిన అసాధారణ జాప్యానికి వివరించిన పరిపాలనాత్మక కారణాలు సమర్ధనీయం కాదన్న మాట అటుంచితే కోర్టులు తమ నియమబద్ధమైన వైఖరికి భిన్నమైన వైఖరి

అవలంభించడానికి పురికొల్పినట్లవుతుంది. అందువల్ల జాప్యం మాఫీ చేయడానికి సహేతుకమైన కారణాలేవీ నాకు కనిపించడం లేదు.

ఈ నేపథ్యంలో, క్రిమినల్ మిలేనియస్ పిటిషన్ కొట్టివేస్తున్నాము. పర్యవసానంగా, క్రిమినల్ అప్పీలును తిరస్కరిస్తున్నాము.

ఫలితంగా, వివిధ పిటిషన్లు ఏమైనా పెండింగులో ఉన్నట్లయితే వాటిని నిరుపయోగమైనవిగా పరిగణిస్తూ తీర్పు చేయడమైనది.

సురేష్ కుమార్ కైత్, న్యాయమూర్తి

తేదీ.30.11.2016